సూర్య 18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 11, మార్చి 2025 పేజీలు - 8

# శాసనమండలి చైర్మన్ కలిసిన ఎమ్మెల్సీలు



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

శాసనసభ భవనంలో స్పీకర్ చాంబర్లో సోమవారం తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని, తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీలు అభ్యర్థులుగా సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేసిన వారిలో విజయశాంతి, దయాకర్, శంకర్ ఉన్నారు.

### ప్రణయ్ హత్య కేసులో... కోర్టు సంచలన తీర్పు

# ముద్దాయికి సుభాష్ శర్మకు ఉరిశిక్ష

**- జిల్లా కోర్టు వద్ద ఉద్రిక్తత, అమృత బాబాయి**

**కుటుంబ సభ్యుల ఆందోళన**

**- శ్రవణ్ కుటుంబ సభ్యులు పోలీసులతో వాగ్వివాదం**



ఉరి శిక్ష పడ్డ సుభాష్ శర్మ

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మిర్యాలగూడకు చెందిన పెరుమాళ్ళ ప్రణయ్ హత్య కేసు సోమవారం నల్గొండ జిల్లా కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. ముద్దాయి అయినా సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెల్లడించింది. ప్రణయ్ హత్య కేసులో నల్గొండ ఎస్సి, ఎస్టి కోర్టు సంచలన తీర్పు ఇస్తూ మిగిలిన నిందితులకు జీవిత ఖైదు ఖరారు చేసింది. తమ కుమార్తెను కులాంతర వివాహము చేసుకున్నాడనే నెపంతో మిర్యాలగూడ పట్టణానికి చెందిన మారుతి రావు అనే వ్యక్తి 2018 సెప్టెంబర్ 14న సుఫారి గ్యాంగ్‌తో యువకుడు ప్రణయను హత్య చేయించాడు. అయితే కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు విచారణ పూర్తి చేసి 8 మందిని నిందితులుగా పేర్కొంటూ న్యాయస్థానంలో 2019లో చార్జిషీట్ దాఖలు చేశారు. 6 సంవత్సరాలకు పైగా కోర్టులో విచారణ సాగగా ఇటీవలే వాదనలు ముగిశాయి. ప్రణయ్ హత్య కేసులో ఏ-1గా ఉన్న నిందితుడు మారుతి రావు 2020 సంవత్సరంలో ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ కేసులో ఏ-2 అయిన సుభాష్ శర్మ, ఏ-3 అస్గర్ అలీ, ఏ-4 భారీ, ఏ-5 కరీం, ఏ-6 శ్రవణ్ కుమార్, ఏ-7 శివ, ఏ-8 నిజాములు మిగిలిన నిందితులుగా ఉన్నారు. వీరిలో సుభాష్ శర్మకు బెల్ రాకపోవడంతో జైల్లోనే ఉండగా అస్గరాలి వేరే కేసులో జైల్లో ఉన్నాడు. మిగిలిన వారందరూ బెయిల్ మీద బయటకు వచ్చారు. అనారోగ్య సమస్యలు ఉన్నాయని తమపై ఆధారపడిన తల్లిదండ్రు, పిల్లల కోసం శిక్ష తగ్గించాలని నిందితులు న్యాయస్థానాన్ని వేడుకున్నారు. తనకు ఈ కేసులో సంబంధం లేదని అమృత బాబాయ్ శ్రావణ్ కుమార్ అన్నారు. ముగ్గురు పెళ్లికాని పిల్లలు ఉన్నందున దయ చూపాలని కోర్టుకు విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. ఏదేమైనప్పటికీ తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మిర్యాలగూడ పెరుమాండ్ల ప్రణయ్ హత్య కేసులో ఇచ్చిన తీర్పును ప్రణయ్ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# విద్యార్థినిలు బాగా చదివి ఆర్థికంగా వారి కాళ్ల పై వారు నిలబడాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి






**నల్గొండ జిల్లా బ్యూరో**

విద్యార్థినిలు బాగా చదివి ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం నల్గొండ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన సైకిళ్ల వితరణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన తర్వాత జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. అయితే విద్యార్థినిలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పాఠశాలకు వెళ్లేందుకు ఇది మంచి సౌకర్యమని అన్నారు. అన్ని సబ్జెక్టులు బాగా చదువుకొని సమాజంలో మంచి స్థానంలో నిలవాలని, ముఖ్యంగా ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడి ఆర్థిక సాధికారత సాధించాలని అన్నారు. ఆర్ పి రోడ్ బాలికల ఉన్నత పాఠశాల, బోయవాడ రామగిరి గర్ల్స్ స్కూల్, మల్లెబోల్లి పాఠశాలలోని 30 మంది విద్యార్థినిలకు సైకిళ్లను పంపిణీ చేశారు. అలాగే ఆర్థిక సహాయం కోసం స్వయం ఉపాధి నిమిత్తం ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న నకిరేకల్ కు చెందిన సరితకు పేపర్ ప్లేట్ల యూనిట్ ఏర్పాటుకు లక్ష 90 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పీఎంఈజీపీ కింద అందించారు. ఐటిపాముల బ్యాంకు ద్వారా వెంకన్న, మణెమ్మ అనే ఇద్దరు రైతులకు 50 లక్షల రూపాయలు విలువ చేసే రెండు హార్వెస్టర్‌లను అందజేశారు. ఐటిపాముల బ్యాంకు ద్వారా 8 స్వయం సహాయకు మహిళా సంఘాలకు బ్యాంకి లింకేజీ కింద కోటి 50 లక్షల రూపాయల విలువైన చెక్కులను, బిసి బాలికల ,మైనార్టీ హాస్టల్ విద్యార్థినిలకు 20 శానిటరీ నాప్కిన్ ఇన్సినేటర్లను అందజేశారు. దీంతోపాటు, అడవిదేవులపల్లి, షేర్ బౌలి అంగన్వాడి కేంద్రాలను, అలాగే మహాలక్ష్మి వృద్ధాశ్రమాల ఆధునికీకరణ, మిర్యాలగూడ, ఐటిపాముల ఎస్టి గర్ల్స్ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి సిఎస్ఆర్ నిధుల ద్వారా చేపట్టేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందుకు వచ్చింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం వినోద్ కుమార్ సిన్హా, రీజినల్ మేనేజర్ అలీముద్దీన్, చీఫ్ మేనేజర్ ఆంజనేయులు, జిల్లా ఎల్డీఎం శ్రామిక్, ఏపీడి.శారద, ఎంఈఓ అరుంధతి తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# గ్రీవెన్స్ డేతో బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు

### - జిల్లా పోలీసు కార్యాలయంలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**నల్గొండ జిల్లా బ్యూరో**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 45 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహా పూర్ణాహుతి, చక్రస్నాన ఘట్టం



యాదగిరి కొండ, మేజర్ న్యూస్ : యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. పదవ రోజు బ్రహ్మోత్సవాల్లో భాగంగా పూర్ణాహుతి, చక్ర తీర్థం అర్చకులు నిర్వహించారు. లక్ష్మీ సమేత నరసింహుడిని ఆలయ నుండి కొండపైన విష్ణు పుష్కరిణి వరకు సేవ పై తీసుకువెళ్లి పూజలు నిర్వహించారు. పూజల అనంతరం విష్ణు పుష్కరిణిలో చక్రస్నాన ఘట్టం అర్చకులు శాస్త్రోక్తముగా నిర్వహించారు. కొండపై విష్ణు పుష్కరణిలో చక్రస్థాన ఘట్టం ముగిసిన అనంతరం, భక్తుల సౌకర్యార్థమై కొండ కింద నూతనంగా నిర్మించిన లక్ష్మీ పుష్కరిణిలో ఆలయ అర్చకులు పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు చక్రతీర్థ స్థానాలు ఆచరించారు. ఆ విధంగా చక్రతీర్థ స్థానం ముగిసింది. అలాగే ఈనెల 1వ తేదీన స్వస్తివాచనంతో ప్రారంభమైన బ్రహ్మో త్సవాలు నేడు 11వ తేదీన అష్టోత్తర శత ఘటాభిషేకంతో ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈవో భాస్కర రావు, డిఈఓ దోర్బల్ భాస్కర్ శర్మ, ఏఈఓలు రఘు, నవీన్, సిబ్బంది, స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

సూర్య



# బీజేపీ జిల్లా అధ్యక్షున్ని ఘనంగా సన్మానించిన జెల్ల పరమేష్ గౌడ్



రాజపేట, మేజర్‌న్యూస్ : యాదాద్రి బీజేపీ జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికై ఉట్కూరి అశోక్ గౌడ్ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీ నాయకులు సామాజిక వేత్త, జెల్లా ఫౌండేషన్ చైర్మన్ పరమేష్ గౌడ్ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వాహనాలను తనిఖీ




రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండల కేంద్రంలో వాహనాలను స్థానిక ఎస్ఐ అనిల్ కుమార్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు సరైన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రకాష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ మునుగోడు మండల 9వ మహాసభలను జయప్రదం చేయండి

## డివైఎఫ్ఐ

మునుగోడు, మేజర్‌న్యూస్ : భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ మునుగోడు మండల 9వ మహాసభలను ఈనెల 16న మునుగోడు మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిలు కట్ట లింగస్వామి, మిర్యాల భరత్‌లు అన్నారు. ఈ సందర్భంగా మహాసభల కరపత్రాన్ని మండల కమిటీ సభ్యులతో కలిసి వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 1980 సంవత్సరంలో నవంబర్ 1, 2,3, తారీకులలో పంజాబ్ రాష్ట్రంలోని లూథియానాలో మొదటి మహాసభల్లో ఏర్పడిందని గుర్తు చేశారు. నాటి నుంచి నేటి వరకు యువజన సమస్యల మీద, స్థానిక సమస్యల మీద అనేక పోరాటాలు నిర్వహిస్తూ భారతదేశంలోని ఒక కోటి 50 లక్షల సభ్యత్వం తోటి అతిపెద్ద యువజన సంఘం అవతరించిందని తెలిపారు. మునుగోడు మండలంలో అనేక సమస్యల మీద పోరాటాలు నిర్వహించామని, యువకులు చెడు మార్గంలో నడవకుండా గంజాయి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతి పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని గుర్తు చేశారు. గ్రామాల్లో నెలకొన్న స్థానిక సమస్యల మీద ఉన్నత అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని ఈ మహాసభలకు వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, అన్ని వర్గాల ప్రజలు, యువకులు ఆర్థికంగా సహకరించి ఉద్యమానికి మరింత చేయూతనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొడ్డుపల్లి నరేష్, శ్రావణ్, శివకృష్ణ, ప్రజా సంఘాల నాయకులు ఎట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



# చోల్లేడులో ఘనంగా శ్రీశ్రీశ్రీ పార్వతి పరమేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు

## - ఘనంగా యజ్ఞం పూజా కార్యక్రమాలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని చోల్లేడు గ్రామంలో శ్రీశ్రీశ్రీ పార్వతి పరమేశ్వరుల 18 కళ్యాణ బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామీ అమ్మవార్లకు మొక్కును చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ గోదల శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి యజ్ఞం యాగాలు చేశారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంనకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్, ఆలయ కమిటీ చైర్మన్ గోదల శంకర్ రెడ్డి, జెనిగల ముత్యాలు, ముప్ప సంజీవ రెడ్డి అనిత, జనిగల కృష్ణయ్య, బైరుగొండ సైదులు, అంజయ్య, బొడ్డు రాజు, నర్సింహ పాల్గొన్నారు.

# తోటి ఉద్యోగికి అంగన్‌వాడీ టీచర్ల ఆర్థిక సహాయం



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మున్సిపాలిటి పరిదిలోని 5వ అంగన్‌వాడి కేంద్రంలో ఆయాగా పనిచేస్తున్న గుంటి ఉమా ఇటీవ రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని ఉస్మానియా జనరల్ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నది. హుజూర్ నగర్ సెక్టార్ పరిధిలోని ఉన్న అంగన్‌వాటీ టీచర్లు సోమవార ం చికత్స పొందుతున్న ఉమాను పరామర్శించారు. 22 మంది అంగన్‌వాడి టీచర్లు ఒకరోజు వేతనాన్ని,5వ అంగన్‌వాడి కేంద్రం టీచర్ ఆకుల రజని తన 15 రోజుల వేతనాన్ని కలిపి మొత్తం రూ. 22వేలను ఆర్థిక సహాయం అంద చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు శాంతారాజ్యం,సుధారాణి,సునీత,కుమారి,ఆకుల రజని, షహజాది భేగం, సామాజిక కార్యకర్త ఆకుల రాము పాల్గొన్నారు.

# నూతన ఎస్పీని మర్యాదపూర్వకంగా కలసిన సిఐ చరమందరాజు



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః సూర్యాపేట జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన కె. నరసింహను సిఐ చరమందరాజు, ఎస్ఐ ముత్తయ్యలు సోమవారం మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వ ఇనాం భూములకు

# “నాలా” అనుమతి ఇవ్వకూడదని తహసిల్దార్‌కి వినతి

## - ఏలాంటి ఆధారాలు లేకుండా ఓఆర్‌సి తీసుకోకుండా నాలా అనుమతి కోసం దరఖాస్తు....?

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని చీకటి మామిడి గ్రామంలో సర్వే నెంబరు 281,282,283లలో 1.20 ఎకరాల ప్రభుత్వ ఇనాం భూమిని గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి ఇచ్చారు. ఇట్టి భూమికి ఓఆర్‌సి తీసుకోకపోవడం గమనార్హం. అతను మరణానంతరం అతని కుటుంబ సభ్యులు పట్టించుకోక పోవడం వలన అదే అదునుగా భావించిన కొంత మంది అక్రమంగా ఏలాంటి ఆధారాలు లేకుండా ఓఆర్ సి తీసుకోకుండా రికార్డులో భూమి యాజమానుల పేర్లు కొట్టి వేసి వారి పేర్లు నమోదు చేసుకొని ప్రస్తుతం అందులో నాలా అనుమతి తీసుకోవడానికి మరియు ఇళ్లు కట్టుకోవాడానికి తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవడం విశ్వసనీయ సమాచారం. ఇట్టి విషయంపై సోమవారం గ్రామానికి చెందిన పలువురు ఏలాంటి ఆధారాలు లేకుండా ఓఆర్ సి తీసుకోకుండా అక్రమ రికార్డు లను పరిశీలించి అట్టి వారికి నాలా అనుమతి ఇవ్వకూడదని స్థానిక తహసీల్దార్ ఎం. నరేందర్‌కు వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించిన తహసీల్దార్ అట్టి సర్వే నంబర్ 281,282,283 లలో గల 1.20 ఎకరాల ప్రభుత్వ ఇనాం భూమిని పరిశీలించి అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

# బహుజన రాజ్యాధికారం కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలి



మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః బీసీ బహుజన రాజ్యాధికారం కొరకు బీసీలంతా తమ వంతుగా ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని,బీసీ నాయకులు తుమ్మడబోయిన అర్జున్,కోల సైదులు అన్నారు. బీసీ జేఏసి పిలుపు మేరకు సోమవారం పట్టణంలోని జ్యోతిరావుపూలే బీసీ భవనంలో సావిత్రిబాయిపూలే 128వ వర్ధంతి సందర్భంగా వారు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలలో చైతన్యం వచ్చిందని, రానున్నది బీసీల రాజ్యమేనని, అందుకు ఉదాహరణ ఇటీవల జరిగిన గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీసీ నాయకుడు గెలవడమే అన్నారు. వివిధ రాజకీయ పార్టీలు ప్రకటించిన ఎమ్మెల్యేల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను నియమించడం అందుకు నిదర్శనమన్నారు. నియమితులైన అభ్యర్థులకు వారు అభినందనలు తెలియ జేశారు. ఇటీ వల బీసీ బహుజనుల హక్కుల కొరకు పోరాడే ఉద్యమ నాయకులపై బురదజల్లే కార్యక్రమాలు చేస్తూ వారిని అణచివేయాలని చూస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో బీసీల పట్ల వ్యతిరేకంగా ప్రవర్తించిన వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వారన్నారు. కార్యక్రమంలో దాసరాజు జయరాజు, సైదులు,ఈశ్వరచారి,తిరుమలగిరి అశోక్, మహేష్‌గౌడ్, పున్న రాములు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శిగా పద్మ



మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః పట్టణంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల మహాసభలో రైతు సంఘం మండల కార్యదర్శిగా ఎర్రబోతు పద్మను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం తనను నమ్మి మండల బాధ్యతలు మాకు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకపోయి సమస్యలు పరిష్కారం అయ్యేందుకు తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చినటువంటి హామీలను పరిష్కరించా లన్నారు. తన ఎన్నికకు సహకరించిన రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. రైతు సంఘం ఉపాధ్యక్షులుగా బంటు బుచ్చయ్య,సహాయ కార్యదర్శిగా కొమ్మరాజుల కృష్ణమ్మ,కోశాధికారిగా రామయ్యతో మరో నలుగురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

# ఇసుక ట్రాక్టర్ ఢీకొని వృద్ధురాలు మృతి



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఇసుక ట్రాక్టర్ ఢీకొని వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండలంలోని చోల్లేడు రోడ్డుకు చోటు చేసుకుంది. స్థానికులు పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం కచలాపురం గ్రామానికి చెందిన చిరగోని బాలమ్మ, భర్త నర్సింహా (58) మునుగోడు లోని చౌటుప్పల్ రోడ్డు లో గల రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ దగ్గరలో నివాసం ఉంటూ గొర్రెల కాపరిగా జీవనం సాగిస్తున్నది. ప్రతి రోజు ఉదయం గొర్రెలను మేపడానికి వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి వస్తుంటది. అదే మాదిరిగా సోమవారం చిరగోని బాలమ్మ మునుగోడుకు చెందిన నారగోని నర్సింహాతో కలిసి గొర్రెలను తోలుకొని వెళ్తుండగా, మార్గ మధ్యలో కమ్మగూడెం శివారులోని కర్నాటి ఈశ్వర్ చలక వద్దకు వెళ్లేసరికి మునుగోడు వైపు నుండి మండలంలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తి ట్రాక్టర్ అతి వేగంగా, అజాగ్రత్తగా నడిపి చిరగోని బాలమ్మను డీకొట్టగా బాలమ్మ కు రక్త గాయాలు అయి అక్కడికక్కడే మృతి చెందింది. మృతిరాలి కొడుకు చిరగోని లింగస్వామి పిర్యాదు మేరకు ట్రాక్టర్ యజమాని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ ఇరుగు రవి ఒక ప్రకటనలో తెలిపారు.

# రెండవ రోజుకు చేరిన నిరాహార దీక్షలు



చివ్వెంల, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు గ్రూప్ 1, 2, 3 ఫలితాలతో పాటు అన్ని రకాల ఉద్యోగ పరీక్ష ఫలితాలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేడి కృష్ణ మాదిగ అధ్యక్షతన రెండవ రోజు సోమవారం ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ నిరవధిక దీక్షలను చేపట్టారు. సూర్యాపేట నియోజక వర్గం ఇంచార్జి ములకలపల్లి రవి మాదిగ హాజరై ఎస్సీ వర్గీకరణ చేయడంతోపాటు రిజర్వేషన్లు కల్పించాలని ఎస్సీ వర్గీకరణ చేయకుండా రిజర్వేషన్లు కేటాయించకుండా ఉద్యోగ నియామక ఫలితాలను విడుదల చేయడంతో మాదిగ నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్సీ వర్గీకరణ చేపట్టిన తర్వాతనే ఉద్యోగ నియామక ఫలితాలు విడుదల చేయాలని అప్పటి వరకు ఫలితాల విడుదలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షకు కళానేతలు నియోజక వర్గ కలనేత గంట బిక్షపతి సారధ్యంలో దీక్ష శిభిరాన్ని సందర్శించి దీక్ష శిభిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళా నేతలు పల్లెల రాము మాదిగ, లక్ష్మణ్ మాదిగ, మండల అధికార ప్రతినిధి మిర్యాల చిన్ని మాదిగ, పల్లెల రాములు మాదిగ, శ్రావణ్ మాదిగ, మహేష్ మాదిగ, ఎలంధర్ మాదిగ, శేఖర్ మాదిగ, చింటూ మాదిగ, రాఖేష్ మాదిగ, శ్రీను మాదిగ, మహేష్ మాదిగ, ప్రియాంక మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని ఉద్యోగ నోటిఫికేషన్లు నియామకాలు నిలిపివేయాలి

## ఎర్ర వీరస్వామి మాదిగ

చివ్వెంల, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో నిరవధిక దీక్షలు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొంగల సతీష్ మాదిగ అధ్యక్షతన నిరవధిక దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్



రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సుప్రీం కోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. అందుకు తెలంగాణ ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. మాజీ జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమీషన్ నివేధిక ఆధారంగా ఎస్సీ రిజర్వేషన్లు ఏబిసిలుగా వర్గీకరిస్తూ కొన్ని లోపాలతో నివేధిక ఇవ్వడం జరిగింది అన్నారు. వాటిని సవరించమని మందకృష్ణ మాదిగ కోరగా మార్చి 10 వరకు ప్రభుత్వం గడువు ఇచ్చిందన్నారు. కానీ ఇవేవి పూర్తి కాకుండానే గ్రూప్ 1, 2, 3, ఇతర డిపార్టుమెంట్‌లలో ఉద్యోగ నియామకాలను చేపట్టడం వల్ల మాదిగ, మాదిగ ఉపకులాలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం అయ్యేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో కూర్చున్న వారిలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు బుచ్చిబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి సునీల్, గుంజలూరు గ్రామశాఖ అధ్యక్షుడు బొల్లికొండ నాగరాజు, ప్రధాన కార్యదర్శి అమరారపు మురళీ, మాజీ ఎంపిటిసి వల్దాస్ వెంకన్న, బచ్చలి రమేష్, వల్దాస్ నగేష్, వీరయ్య, బొడ్డు జాని, ఏర్పుల వెంకన్న, బచ్చలి ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గూడెపుకుంట తండ మాజీ సర్పంచ్ భూక్య రవీందర్ తల్లి భూక్య బంగారి అకాల మరణం చెందిన వారి కుటుంబాన్ని రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. భూక్య బంగారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు దొంగరి యుగంధర్, మండల మాజీ ఎంపిపి నెమ్మాది బిక్షం, సింగిల్ విండో చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, సీనియర్ నాయకులు తూముల ఇంద్రసేనారావు, మిర్యాల వెంకటేశ్వర్లు, నల్లపు శ్రీను, మాజీ ఎంపిటిసిలు ధీరావత్ నాగు, పల్లె సైదులు, మాజీ సర్పంచ్‌లు బానోతు లచ్చు నాయక్, భూక్య వెంకన్న నాయక్, ఒగ్గు గోపి, భూక్య వాల్య, గుగులోతు లక్ష్మి, మాలోతు శంకర్, నాగలింగం తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్ నియామకం

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్: మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ధూళిపాళ శ్రీనివాస్‌ను నియమిస్తూ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్యపటేల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాజినేని రాజేందర్, మున్నూరు కాపు సంఘం హైదరాబాద్ నగర అధ్యక్షులు ఆర్‌వి మహేందర్‌కుమార్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు నియామక పత్రాన్ని అందచేశారు. సోమవారం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మున్నూరు కాపు సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆ సంఘం అధ్యక్షులు దేవయ్యపటేల్ మాట్లాడుతూ శ్రీనివాస్‌రావును మున్నూరు కాపు పట్టణ అధ్యక్షుడిగా, జిల్లా స్థాయిలో పనిచేస్తూ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు సంపాదించారన్న విషయాన్ని చర్చించి రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నియమించాలని ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగిందన్నారు. మున్నూరు కాపుల సమస్యలపై త్వరలో హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో మున్నూరు కాపు ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నూతనంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు, కమిటికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో మున్నూరుకాపు బలోపేతం కోసం తన శక్తి మేరకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సినీ హీరో కిరణ్ పాల్గొన్నారు.

# టాలెంట్ టెస్ట్‌లో గ్రీన్‌ఉడ్ విద్యార్థుల ప్రతిభ

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్: ఫిబ్రవరి నెలల జరిగిన ఎయిమ్స్ ఒలంపియాడ్ హంట్ టాలెంట్ టెస్ట్ వారు రెండు విభాగాలుగా నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో పట్టణానికి చెందిన గ్రీన్ ఉడ్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో టాలెంట్ టెస్ట్‌లో జాతీయ,రాష్ట్ర,జోనల్‌స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అవార్డును ప్రధానం చేశారు. ఈసందర్భంగా సోమవారం పాఠశాల చైర్మన్ సరిత తుమ్మారెడ్డి విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు ప్రహర్ష,రిషిక,సనివిక ప్రజ్ఞ, అరిష్‌రెడ్డి,జయ ఆదిత్య,సారికలు ఉన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఏవి కృష్ణారావు, హెచ్‌ఎం రాజారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నూతన గృహ ప్రవేశానికి హజరైన ప్రెస్‌క్లబ్ సభ్యులు

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి విలేకరి పెండెం సుందరయ్య నూతన గృహ ప్రవేశానికి సోమవారం మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కడారు వెంకటేశ్వర్లు, భిక్షం, ప్రెస్‌క్లబ్ సభ్యులు హజరై శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు తాటికొండ లక్ష్మయ్య,చాగంటి వీరయ్య, కోశాధికారి విజయ్, గోరంట్ల శ్రీనివాస్, ఉపేందర్,లక్ష్మారెడ్డి, మచ్చ కృష్ణ, విజయ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డిస్వప్న, బిఆర్ఎస్ నాయకులు పెండం వీరయ్యగౌడ్, వెంకట్‌రాములు, బండ్ల గోపాల్, రాజ్‌మహ్మద్ పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్యాడ్స్ పంపిణీ

గరిడేపల్లి,మేజర్‌న్యూస్: మండలంలోని వెలిదండ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నాయకులు సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్, పెన్నులు,పెన్సిళ్లు అందచేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాశెట్టి నరసింహారావు మాట్లాడుతూ త్వరలో జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలకు ఏకాగ్రతతో చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు వీసాల నాగరాజు, చెనగాని వెంకన్న,నాగరాజు,ములకలపల్లి నాగరాజు, బెల్లంకొండ రఘు, కందుల వినోద్, చెనగాని సతీష్, ఆదూరి కార్తీక్,దూదిపాళ గోపి,గుండు గోపి, రాకేష్ పాల్గొన్నారు.

# మల్టీలెవల్ మార్కెట్ పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తున్న వ్యక్తి అరెస్టు

## – వివరాలు వెల్లడించిన డియస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్: మల్టీలెవ్ మార్కెటింగ్ పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తున్న ఒక వ్యక్తిని పోలీసులు పట్టుకుని అరెస్టు చేశారు. సూర్యాపేట, నల్లగొండ, వరంగల్‌కు చెందిన మల్టీలెవల్ మార్కెటింగ్ పేరుతో అమాయక ప్రజలను నాసరికం వస్తువులను అధిక ధరలకు అమ్మి, వారి ఒక గుర్తింపు కార్డు క్రియేట్ చేసి, ఆ తరువాత మరికొంత మంది సభ్యులను చేర్పిస్తే భారీ కమిషనర్ ఆశచూపి వారిని మల్టీలెవల్ మార్కెటింగ్ పేరున మోసం చేసి వారి వద్ద నుండి డబ్బులు దోచుకుంటున్న ఇథియరాల్ ఎంపైర్ ఎల్.ఎల్ వ్యవస్థాపకుడు మోటపోతుల వెంకటేష్‌పై మిర్యాలగూడకు చెందిన బొంగరాల సంజీవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవర్ ఆదేశాల మేరకు విచారణ చేయగా హన్మకొండ పట్టణంలోని వాటర్ ట్యాంక్ దగ్గర ఉన్న మోటపోతుల వెంకటేష్‌ను మిర్యాలగూడ పట్టణ పోలీసులు పట్టుకుని అరెస్టు చేశారు. మిర్యాలగూడ పట్టణ ఒకటవ పోలీస్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డియస్పీ రాజశేఖర్‌రాజు తెలిపిన వివరాల మాట్లాడుతూ నిందితుడైన వెంకటేష్ అమాయక ప్రజలను ఆసరాగా చేసుకుని నాసిర కం వస్తువలను అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నట్లు తెలిపారు. మల్టీలెవల్ మార్కెటింగ్ చేస్తూ, అమాయక ప్రజలకు అధిక లాభాలు ఆశచూపి వారిని మోసపు మాటలతో నమ్మించి దాదాపు 600 మందిని జాయిన్ చేసుకుని ఒక్కొక్కరి వద్ద నుండి రూ. 16500లు తీసుకుని వాళ్లకు గుర్తింపు కార్డులు అందించి వారి కంపెనీలో జాయిన్ చేసుకుంటూ మోసం చేస్తున్నాడని తెలిపారు. ఇట్టి కేసు విచారణలో ఉన్నందున ఎవరైనా బాధితులు ఉన్నట్లయితే పోలీస్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని డియస్పీ తెలిపారు. నిందితుడు వెంకటేష్ నుండి టీవీలు 11, వాషింగ్ మెషిన్‌లు 7, స్కూటర్లు 8, ఐఫోన్ 1, సంత్రోకార్ 1 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇట్టి కేసును చేధించిన ఎస్ఐ నాగార్జున, టూ టౌన్ ఎస్ఐ శ్రీనివాస్, వన్ టౌన్ ఎస్ఐ సైదిరెడ్డి, కానిస్టేబుల్ వీరబాబాను డియస్పీ అభినందించారు.

# కొరటికల్ ఘనంగా జడల రామలింగేశ్వర స్వామీ కళ్యాణం

## – అంగరంగ వైభవంగా తీరు కళ్యాణం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొరటికల్ గ్రామంలో ఆదివారం రాత్రి శ్రీశ్రీశ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై తమ మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం హెూమం యజ్ఞ యాగాలు చేశారు. అనంతరం ఐతరాజు రేణుక, ఐతరాజు పర్వతం పద్మ, ఐతరాజు రాజు గీత, ఐత రాజు అలివేలు దంపతులు ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, శ్రీనివాస్, నీల వెంకన్న, శ్రీశైలం, గణేష్, పర్వతం, హరీష్, వేణు కంబలపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర గవర్నర్



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ. వీరికి ఆలయ అర్చకులు కుంభ స్వాగతం పలికినారు. అనంతరం స్వయంభులను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ప్రధాన ఆలయం ముఖమండపంలో అర్చకులు, వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా ఆలయ ఈవో లడ్డు ప్రసాదం, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. దర్శనానంతరం బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న శ్రీ స్వామివారి మహా పూర్ణాహుతిలో పాల్గొన్న గవర్నర్. వీరి వెంట జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఉన్నారు.

# ప్రజలకు అందుబాటులో అత్యుత్తమ న్యూరో వైద్యసేవలు

మిర్యాలగూడ టౌన్,మేజర్‌న్యూస్ః పట్టణ ంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు అత్యుత్తమ న్యూరో వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చామిన రెనోవా సెంటరీ హాస్పటల్ హైదరాబాద్ ప్రతినిధి టి.సాయికిరణ్ తెలిపారు. బంజర హిల్స్‌లోని ప్రఖ్యాత రేనోవా సెంచరీ హాస్పటల్ వారి సహకరాంతో ప్రతి నెల 2,4వ బుధవారాలలో పట్టణంలని రెడ్డి కాలనీలో గల సువర్ణ మల్టీ స్పెషాల్టీ హాస్పటల్లో ప్రఖ్యాత వైద్యులు, కన్సల్టెంట్ న్యూరో సర్జన్ ఆర్.నాగరాజు ఎంబిబిఎస్, ఎమ్మెస్ ఎం.సిహెచ్ (న్యూరో సర్జరీ) అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. నరాలకు సంబంధించిన పక్షవాతం, మెడ, తలనొప్పి, మెదడు, నరాల బలహీనత, స్పర్శలేమీ, వెన్నెముక, కణతులు, జ్ఞాపకశక్తి తగ్గడం వంటి వైద్యసేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అపాయిమెంట్ కొరకు 9177880351 సంప్రదించాలన్నారు.

# బిజెపి శ్రేణుల బైక్ ర్యాలీ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఊట్కూరి అశోక్ గౌడ్ సోమవారం నూతన జిల్లా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణం నుండి భువ నగిరి వరకు భారీగా బైక్ ర్యాలీ చూసి నూతన అధ్యక్షునికి ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. జిల్లా అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్ మాట్లాడుతూ యాదా ద్రి జిల్లాలోని ఒక మారుమూల ప్రాంతం నుండి ఒక బడుగు బలహీన వర్గానికి చెందినటువంటి తనకు అధ్యక్ష బాధితులు అప్పజెప్పడం పార్టీ గొప్పతనానికి నిదర్శనమని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలకడం పైన హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలోని ప్రతి ఒక్క ఇంటికి బిజెపి జెండా పోయే విధంగా ప్రయత్నం చేస్తానని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా ఏంటో చూపిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్టేట్ సెల్ నెంబర్ రచ్చ శీను, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్, మండల అధ్యక్షురాలు గుంటుపల్లి మహేశ్వరి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, జిల్లా భానుచందర్, పట్టణ ఉపాధ్యక్షురాలు బోదరాధ, ఓబీసీ మోర్చా అధ్యక్షులు నరేష్, బీజేవైఎం అధ్యక్షులు బోడబుచ్చిబాబు, కిసాన్ మోర్చా అధ్యక్షుడు రాజిరెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు బొడ్డు సుజాత, సీనియర్ నాయకులు భువనగిరి శ్యాంసుం దర్, బెల్ది అశోక్, బీరు మల్లయ్య, మిట్ట వీరేష్, బొమ్మగాని రాజమణి, పలుగుల సురేష్, వాల్మీకి, అజయ్, కంసాని చిన్న, బండ కింది సాయి ఆకుల దేవేందర్ కాలూరి విజయ్ శివరాత్రి శ్రీశైలం సుదగాని శివ కర్రి శ్యామ్ శ్రీకాంత్, పట్టణ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రైతాంగ సమస్యలను పరిష్కరించాలి

## సాగుచేసిన భూములన్నిటికీ రైతు భరోసా నిధులు ఇవ్వాలి

## రైతు సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్

కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం రైతాంగ సమస్యలు అన్నిటిని పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నందు రాష్ట్ర రైతు సంఘం ఇచ్చిన పిలుపుమేరకు రైతులతో కలిసి ధర్నా నిర్వహించి ఆర్డీవో సూర్యనారాయణకి వినతి పత్రం అందించి మాట్లాడారు. ప్రభుత్వం నేటి వరకు రెండు లక్షలకు పైగా ఉన్న రైతులకు అనేక కారణాల చేత రుణమాఫీ కానీ రైతులకు వెంటనే నిధులు మంజూరు చేయాలన్నారు. సాగు చేసిన భూములు అన్నిటికి రైతు భరోసా నిధులు విడుదల చేయాలని, ఖరీఫ్‌లో రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి నేటి వరకు కూడా బోనస్ డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయలేదని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రైతు భరోస నిధులు ఇవ్వాలని కోరారు. ప్రస్తుత రబీ సీజన్‌లో రైతులు పండించిన సన్న రకం ధాన్యం హెచ్ఎంటి, సింట్లు రకం ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేసి బోనస్ ఇవ్వాలన్నారు. వరి పంటలు కోతదశకు వస్తున్నందున ధాన్యం కొనుగోలు కేంద్రా లను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య, నాయకులు బత్తినేని హనుమంతరావు, పాపిరెడ్డి, మాతంగి ప్రసాద్, కమతం పుల్లయ్య, మాతంగి గాంధీ, కోటేశ్వరరావు, లతీఫ్ రెహమాన్ జానీ పాల్గొన్నారు.



# బ్రహ్మోత్సవానికి మంత్రుల గైర్హాజరు

## దేవదాయ శాఖ మంత్రిని బర్తరఫ్ చేయాలి బజరంగ్‌దళ్ డిమాండ్



భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మో త్సవ కళ్యాణం రాష్ట్ర మంత్రులు గైర్హాజరాయ్యారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి, నల్లగొండ ఇంచార్జ్ మంత్రులు హాజరుకాలేదు. జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వస్తారని దేవాలయం అధికారులు ఎదురుచూసిన నిరాశ మిగిలింది. చివరి క్షణంలో ఆయన హాజరు కావడం లేదని తేలడంతో స్వామి వారి ఉత్సవాన్ని మంత్రులు రాకుండానే జరిపించారు. ప్రభుత్వం తరపున అందజేసే పట్టు వస్త్రాలను దేవాదాయ శాఖమంత్రి కొండాసురేఖ అందజేయాల్సి ఉండగా స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, పార్లమెంట్ సభ్యుడు కిరణ్ కుమార్ రెడ్డి అందజే శారు. తెలంగాణ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట నరసింహస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలకు ప్రభుత్వం తరపున మంత్రులు రావడం ఆనవాయితీగా వస్తుంది. కానీ ఈ ఏడాది మంత్రులు లేకుండానే స్వామి వారి కళ్యానోత్సవం జరగడంతో భక్తులు మంత్రుల తీరు పై అసహనం వ్యక్తం చేశారు. ఇఫ్తార్ విందులకి క్రిస్మస్‌లకి సమయం ఇచ్చే కాంగ్రెస్ పార్టీ మంత్రులు హిందువుల పండుగలకు హిందూ ఆలయాలకి రావడానికి ఎందుకు సుంకత వ్యక్తం చేయడం లేదు ప్రజల అర్థం చేసుకోవాలి. దేవదాయ శాఖ మంత్రిగా ఉండి తన కర్తవ్యం నిర్వర్థించలేని కొండా సురేఖని దేవదాయ శాఖ నుండి బర్తరఫ్ చేయాలని ఇకనైనా దేవాదాయ శాఖ మంత్రికి బుద్ధి రావాలని స్వామి వారిని కోరుకుంటున్నట్టు బజరంగ్‌దళ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ కోకల సందీప్ తెలియచేసారు.

# ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన చేనేత కార్మికులు, పద్మశాలీయులు

చండూరు, మేజర్‌న్యూస్ : సీఎం రేవంత్ రెడ్డి చేనేత కార్మికులకు రూ.లక్ష రుణ మాఫీ ప్రకటించి జీవో విడుదల చేసిన సందర్భంగా చండూరులో కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మార్కండేశ్వర స్వామి దేవాలయంలో కృతజ్ఞత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం చండూరు పట్టణ అధ్యక్షుడు గుర్రం బిక్షమయ్య మాట్లాడుతూ పార్టీలకతీతంగా పద్మశాలీలందరూ సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ చేనేత కార్మికులకు, పద్మశాలీలకు తాను అన్ని విధాల అండగా ఉంటానని స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్ని విధాల కృషి చేస్తున్నారని తెలిపారు. పద్మశాలీయుల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.లక్ష విరాళాలని ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు పులిపాటి ప్రసన్న, గౌరవ సలహాదారుడు కోడి గిరి బాబు, కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు జూలూరు వెంకటేశం, పట్టణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు పున్న ధర్మేందర్, ఉభయ దేవాలయాల చైర్మన్ రావిరాల నగేష్, పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు, చిట్టిప్రోలు వెంకటేశం, సంగెపు మల్లేష్, బొల్ల జనార్ధన్, సంగెపు శ్రీనివాసులు, తిరందాసు ఆంజనేయులు, సిపిఎస్ ఫౌండర్ చైర్మన్ రాపోలు ప్రభాకర్, చైర్మన్ చెరుపల్లి కృష్ణ, కర్నాటి శ్రీను, యువజన సంఘం అధ్యక్షుడు గంజి గంగాధర్, సిపిఎస్ గౌరవ సలహాదారులు ఏలే శ్రీను, సంగెపు శ్రీను, రావిరాల రాజు, అశోక్, బిక్షం, మణికుమార్ రవి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి



దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ పట్టణంలో మాల మహానాడు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బహుజన మేధావి డాక్టర్ రేకుల రాజారావు పాల్గొని ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బహుజన మేధావి డాక్టర్ ఏకుల రాజారావు మాట్లాడుతూ సావిత్రి బాయ్ పూలే జీవితం నేటి సమాజంలో ఉన్నటువంటి యావత్ మహిళా సమాజానికి ఆదర్శం అని మహిళలు సమాజంలో అన్ని రంగాలలో ముందుండి సమాజానికి ధిక్సూచిగా ఉంటూ అన్ని రంగాలలో రానిస్తూ నవ సమాజ నిర్మాణం కోసం తోడ్పడుతూ సేవ చేస్తూ అగ్రగామిగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు డివిజన అధ్యక్షులు ఏకుల సురేష్, మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి మెడ సైదులు, మాల మహానాడు దేవరకొండ మండల అధ్యక్షులు బత్తుల దినాకర్, వెంకటయ్య బయ్య శ్రీను పాల్గొన్నారు.

**భువనగిరి :** సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాల



యంలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలేకి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏశాల అశోక్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే విద్య ద్వారానే అణగారిన వర్గాలు చైతన్యవంతం అవుతారని భావించి భర్త చేసే సామాజిక కార్యక్రమాలలో, భర్త స్థాపించిన సత్యశోధక్సమాజ సంస్థ కార్యక్రమాలలో విద్యకు అత్యంత ప్రాధాన్యత నియడం జరిగిందని అన్నారు. బాలిక విద్య కోసం ఉపాధ్యాయులుగా ఏ మహిళలు ఆనాటి సమాజంలో ముందుకు రాగలిగిన పరిస్థితి లేదని అందుకని పూలే తన భర్త సావిత్రికి మొదటగా ఆయన విద్యను నేర్పి ఉపాధ్యాయురాలుగా తయారు చేశారని విద్యను నేర్పి ఉపాధ్యాయురాలుగా అనేక ఇబ్బందులు కష్టాలు సావిత్రిబాయి పూలే ఎదుర్కొన్నదని అన్నారు. బాలికలను స్కూలుకు రప్పించడం కోసం ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులకు నచ్చజెప్పి ఒప్పించే పని చాలా కష్టపడి నేర్పించిందని అన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో బీసీ నాయకులు పుట్ట రమేష్ ఉప్పుల కొమరయ్య నీలం నరసింహ దాసరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ టౌన్ :** భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు,



భారతీయ సంఘ సంస్కర్త కవి,రచయిత్రి సావిత్రి బాయిపూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ అన్నారు. సోమవారం పట్టణంలోని బీసీ బాలికల వసతి గృహంలో సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమ్నవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, జ్యోతిరావు పూలే కులమతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి ఆధునిక విద్య ద్వారానే స్త్రీకి విముక్తి సాధ్యపడుతుం దన్నారు. అంటరానితనం కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చే సిందన్నారు. బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరికుంట్ల సుధాకర్, విజయ, లావణ్య,మాధురి,మనీషా,శివాణి,శ్రీవిద్య, దుర్గా, శ్రీచందన,స్వాతి,ఇందు,విజయ,వైష్ణవి, లక్ష్మి పాల్గొన్నారు.

# ఎండిన పంట పొలాలకు నష్టపరిహారం అందించాలి

## - సిపిఎం పార్టీ కార్యదర్శి బుర్రి శ్రీరాములు



మునగాల, మేజర్‌న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు, మండల సిపిఎం పార్టీ కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. మండలంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ తలపెట్టిన పోరుబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం నేలమర్రి, ఈధులవాగు తండా గ్రామాల్లో ఎండిన పంట పొలాలను పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని అమరవీరుల సంస్మరణ భవనంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వామినాథన్ కమిషన్ అమలు చేసి రైతులను ఆదుకోవాలి అని అయన కొరారు. ఎండిన పంట పొలాలకు ఎకరానికి 30 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలలైనా పేదవారికి ఒరిగిందేం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎండిన పంట పొలాలను పరిశీలించి నష్టపరిహారం ఇవ్వాలని లేకుంటే పెద్ద ఎత్తున రైతులతో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బచ్చలికూర స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు, కొక్కిరేణి సొసైటీ చైర్మన్ చందా చంద్రయ్య, జగన్నాథపురం మాజీ సర్పంచ్ వీరబోయిన వెంకన్న సిపిఎం పార్టీ నాయకులు బట్టుపల్లి ఉపేందర్, మండవ వెంకటాద్రి, సురభి, వెంకటనారాయణ, గోపయ్య, కృష్ణారెడ్డి, బ్రహ్మం, డివైఎఫ్ఐ, ప్రజా సంఘాల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు సమాజంలో జరిగే విషయాలపైన అవగాహన ఉండాలి

## అల్లం నారాయణ



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : జర్నలిస్టులకు సమాజంలో జరిగే విషయాలపైన అవగాహన ఉండాలని మీడియా అకాడమీ మాజీ అధ్యక్షుడు అల్లం నారాయణ సూచించారు. ప్రతి జర్నలిస్టు ప్రజోపయోగకర వార్తలు రాసినప్పుడే ఆ వృత్తికి సార్థకత ఉంటుందని చెప్పారు. ఆదివారం హైదారాబాద్‌లోని ఖైరతాబాద్ పెరిక భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పెరిక జర్నలిస్టుల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులు తమ నైపుణ్యాన్ని మెరుగు పరుచుకోవాలని సూచించారు. అనంతరం సీనియర్ జర్నలిస్టు గటిక విజయ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులు తమ వృత్తిలో రాణిస్తూ కుల అభ్యున్నతికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మైలరిశెట్టి చైతన్య, బరపటి సంపత్, బంధు శ్రీధర్, ముద్దసాని రాంచందర్, పెరిక సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు శ్రీరామ్ దయానంద్, పెరిక వసతి గృహం అధ్యక్షుడు డాక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు చుంచు ఊశన్న, దొంగరి మనోహర్, సుంకరి ఆనంద్, అచ్చ రఘుబాబు తోపాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి భారీగా జర్నలిస్టులు తరలి వచ్చారు.

### 17, 18 తేదీల్లో జరిగే

# అంగన్వాడి మహాధర్నాను జయప్రదం చేయండి

## - దాసరి పాండు, సిఐటియు జిల్లా అధ్యక్షులు



భువనగిరి, మేజర్‌న్యూస్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగనవాడి ఆయాల టీచర్ల ఆయాల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైనాయని సిఐటియు జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో 17, 18 తేదీల్లో జరిగే మహాధర్నాన్ని జయప్రదం చేయాలని సమస్యల పరిష్కరించాలని అదనపు కలెక్టర్ గంగాధర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ ఏళ్ల తరబడిగా గ్రామాల్లో పట్టణాల్లో ప్రభుత్వం తీసుకొచ్చిన అంగన్వాడి వ్యవస్థ ద్వారా మాతా శిశు మరణాలను తగ్గించే విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్వాడీ టీచర్లు ఆయాల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉన్నాయని వెంటనే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని వేతనాలు ప్రతి నెల ఒకటవ తేదీన చెల్లించాలని ఐసిడిఎస్‌కు కేటాయించాలని మొబైల్ అంగన్వాడి సెంటర్స్‌ను రద్దుచేసి ఐసిడిఎస్ సేవలను పాత పద్ధతిలోనే కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని అమలు చేసి ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని అంగన్‌వాడీ టీచర్స్ వెలపరుస్తూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా గ్రాడ్యుటి గుజరాత్ హైకోర్టు తీర్పు ప్రకారంగా పర్మినెంట్ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీల ప్రకారంగా 18 వేల వేతనం చెల్లించాలని మంత్రి సీతక్క గారి హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్స్ కు రెండు లక్షలు హెల్పర్స్‌కు ఒక లక్ష పెన్షన్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవోను వెంటనే జారీ చేయాలని రిటైర్డ్‌మెంట్ అయినా అంగన్వాడి టీచర్స్కు హెల్పర్స్ ఎలాంటి షరతులు లేకుండా ఆసరా పెన్షన్ అమలు చేయాలని కాళీ పోస్టులు భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బూరుగు సప్న, సిలువేరు రమాకుమారి,మాధవి సునీత, కవిత,సరిత, శోభ, రమణ పాల్గొన్నారు.

# వైభవంగా రామాలయం మొదటి వార్షికోత్సవం



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలో నడిబొడ్డున ఉన్న రామాలయం మొదటి వార్షికోత్సవాన్ని సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వార్షికోత్సవ వేడుకలో టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ఆయనసతీమణి మంగమణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవేటి రామారావులు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు వేద పండితుల ఆధ్వర్యంలో రామాలయంలో ఏం చేసి ఉన్న అన్ని దేవాలయాలలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కోశాధికారి గరినే శ్రీధర్, సాయి, శ్రీనివాస రావు ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.


సూర్య



# సమయ పాలన పాటించని ప్రభుత్వ ఉపాధ్యాయులు...?

**- స్కూల్ సమయం కంటే ముందే ఇంటి బాట పడుతున్న ఉపాధ్యాయులు**

**- ప్రక్క ఊరు పిల్లలతో బాటు వెలుతున్నారని తల్లిదండ్రులు అవేదన...!**




మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండలంలో ప్రభుత్వ పాఠశాలలో చదువు చెప్పే ఉపాధ్యాయులు ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది. సమయ పాలన పాటించకుండా వారికి ఇష్టారీతిన వ్యవహరిస్తున్న తీరుపై తల్లిదండ్రుల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల సమయం కంటే ముందే అర్ధ గంట ముందు విధులను విడిచి ఇంటి బాట పట్టడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. సోమవారం మండలంలోని పలు గ్రామాల తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలో ఉదయం పాఠశాల ప్రారంభానికి కూడా సరిగా రావడం లేదని స్కూల్‌కు పంపించే పిల్లల తల్లిదండ్రుల వాపోతున్నారు.సమయానికి రాకుండా గీతాలాపన చేయకుండా నిర్లక్ష్యంగా వస్తున్నారని పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. బయట ప్రైవేటు స్కూల్ కు పంపించే స్థోమత లేక ఉన్న ఊరిలోనే మా పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తున్నామని అవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ విద్యపై నమ్మకంతో స్కూల్‌కు పంపుతున్న మా విద్యార్థులకు సమయాలనుకులంగా చదువు చెప్పక ఉపాధ్యాయ వృత్తికే మచ్చ తెచ్చే విధంగా ఉపాధ్యాయులు వ్యరహరించడం పట్ల విమర్శలు వస్తున్నాయి. ఇకనైనా జిల్లా, మండల అధికారులు స్పందించి ఉపాధ్యాయులు సమయానుకూలంగా పాఠశాలకు వచ్చే వారి వృత్తికి న్యాయం చేసే విధంగా చూలడాలని పిల్లల తల్లిదండ్రుల కోరుకుంటున్నారు.

# "ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు సాధికారత సాధించాలి"

**"మహిళ సాధికారత కోసం ఆక్షన్ ఎయిడ్ సేవలు అభినందనీయం"**

**ఎన్.శోభారాణి జిల్లా పరిషత్ సిఈఓ**




భువనగిరి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు సాధికారత సాధించాలని యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ ముఖ్య కార్యా నిర్వాహణాధికారిని ఎన్.శోభారాణి అన్నారు. ఆక్షన్ ఎయిడ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పశు సంవర్ధక శాఖ సమావేశ హాల్‌లో మహిళా దినోత్సవ వేడుక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జడ్పి సీఈఓ శోభారాణి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని ఇందుకు గాను ప్రభుత్వ పథకాలన్నింటిని సద్వినియొగం చేసుకోవాలని అన్నారు. అలాగే మహిళా అభివృద్ధి, సంక్షేమ పదకాలతో పాటుగా మహిళలు, పిల్లల రక్షణ కోసం ఉన్న చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఇందుకు గ్రామాలలో అవగాహన కల్పిస్తున్న ఆక్షన్ ఎయిడ్ సంస్థ కృషి అభినందనీయమని అన్నారు. సీడీపీఓ శైలజ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానంతో సభ్యదేశాల ఆమోదంతో మార్చి 8వ తేదీన ప్రపంచ మంతా మహిళా దినోత్సవం జరుపుకుంటారని, అయితే మహిళలు విద్యా, ఉపాది, సామాజిక, ఆర్థిక రంగాలలో సమాన ఆకాకాశాలను అందిపుచ్చుకోవాలని అన్నారు. హింస లేని స్వేచ్ఛ సమానత్వం కోసం ప్రభుత్వాలతో పాటుగా సామాజిక సంస్థలు కృషి చేయాలని అన్నారు. మహిళలు పారిశ్రామిక రంగాలలో సైతం విజయం సాధిస్తున్నారని ఇంకా ఎక్కువ సంఖ్యలో ముందుకు రావాలని ఉపాది కల్పించే స్థాయికి రావాలని అన్నారు. ఆక్షన్ ఎయిడ్ ప్రోగ్రాం లీడ్ డాక్టర్ ఇర్ఫాన్ మాట్లాడుతూ ఆక్షన్ ఎయిడ్ గత యాభై మూడు సంవత్సరాలుగా సామాజిక సేవ చేస్తున్నదని జిల్లాలో 7 గ్రామాల్లో పిల్లలు, మహిళలు, వలస కార్మికులతో కలిసి పని చేస్తున్నదన్నారు. ముఖ్యంగా మహిళ సాధికారత కోసం తమ సంస్థ కృషి చేస్తున్నదని అందులో భాగంగా నైపుణ్య శిక్షణలు ఇస్తున్నామని యువతులకు డ్రైవింగ్‌లో శిక్షణ ఇచ్చి డ్రైవింగ్ లైసెన్స్ కూడా ఆక్షన్ ఎయిడ్ ఇప్పించేందుకు కృషి చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమానికి హ్యూమన్ రైట్స్ డిఫెండర్ సురుపంగ శివలింగం అధ్యక్షత వహించగా ఐసీడీస్ సూపర్వైజర్ పద్మ, ఎల్ఆర్‌పి కో-ఆర్డినేటర్ కవిత వాలింటర్లు చంద్రకళ, మాధవి, వీలీడ్ కోఆర్డినేటర్ మల్లీశ్వరి, గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం

**యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడ సైదులు**



దేవరకొండ, మేజర్‌న్యూస్ : ఆదివారం కాంగ్రెస్ పార్టీ ప్రకటించినటువంటి ఎమ్మెల్సీ అభ్యర్థుల విషయంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, అన్నివర్గాలకు న్యాయం చేసేదిగా సామాజిక న్యాయం చేపట్టిందని యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడ సైదులు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కష్టపడి పనిచేస్తున్నటువంటి అద్దంకి దయాకర్‌కి, శంకర నాయక్‌కు, తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా ఉన్నటువంటి మహిళ ఉద్యమకారిని విజయశాంతిలకు ఎమ్మెల్సీలుగా అవకాశాలు కల్పించడంతొ కాంగ్రెస్ పార్టీ అందరి పక్షాన న్యాయం చేసే పార్టీ అని మరోసారి రుజువయిందని అన్నారు. అదేవిధంగా పార్టీని నమ్ముకుని పార్టీ కోసం కష్టపడే వారికి సరైన గుర్తింపు గౌరవం ఇచ్చిందని ఈ గుర్తింపుతో కష్టపడి పార్టీ కోసం పనిచేసే వారిలో విశ్వసాన్ని పెంపొందించిందని అన్నారు.

**మహిళా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో**

# సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఘన నివాళులు



నల్లగొండ రూరల్, మేజర్‌న్యూస్ : చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్ వద్ద నల్లగొండ మహిళా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు సింగం లక్ష్మి ఆధ్వర్యంలోసావిత్రి భాయ్ పూలే చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి బిసిసంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తన తొమ్మిదవ వేట జ్యోతిరావు పూలే వివాహం చేసుకొని తన భర్త అడుగుజాడల్లో నడిచినటువంటి గొప్ప వీరనారి ఆ రోజుల్లో స్త్రీలకు విద్య నిషేధించిన రోజుల్లో తన భర్త అయినటువంటి జ్యోతిరావు పూలే తన భార్యకు అయినటువంటి సావిత్రిబాయి పూలేకు విద్యాబుద్ధులు నేర్పించి 50 పాఠశాల నెలకొల్పి వారు మహిళలోకాన్ని వెలుగు నింపడం కోసం ప్రయత్నం చేసిన గొప్ప దంపతులు వారు ఈ సమాజంలో అస్పృశ్యతని ఉన్నటువంటి మూఢనమ్మకాలని అటువంటి నాయకురాలు వారి విగ్రహాన్ని పార్లమెంట్లో అసెంబ్లీలో పెట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు మున్నాస ప్రసన్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి కూరేళ్ల విజయకుమార్, జిల్లా కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్, అధికార ప్రతినిధి పుట్ట వెంకన్న గౌడ్, యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు బెల్లి నాగరాజు యాదవ్, యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్ యాదవ్, విద్యావంతుల యాదవ యాదవ కుల విద్యావంతుల వెంకన్న యాదవ్, కంచనపల్లి క్రాంతి కుమార్, పలనాటి మోహన్, వల్లకాటి శ్రీనివాస్, పగిళ్ల కృష్ణ, మోత్కూరు వెంకటాచారి, అంబడి బాత్క సతీష్, తాళ్ల భద్రయ్య, రుద్ర లక్ష్మీనారాయణ, చిలుకూరి శ్రీనివాస్, దేవులపల్లి నరసింహ, అల్లి సతీష్, యాదవ్ దొడ్డి, కొర్ల లింగం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణయ్ హత్య కేసులో... సుభాష్ శర్మకు మరణశిక్ష...

**మిగతా ఆరుగురికి జీవిత ఖైదు, జరిమానా....**



*నల్గొండ జిల్లా బ్యూరో*

మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రణయ్ హత్య కేసులో సుభాష్ శర్మకు నల్గొండ కోర్టు మరణశిక్ష విధించిందని మిగతా ఆరుగురికి జీవిత ఖైదు జరిమానా విధించారని జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కులాంతర వివాహం చేసుకున్న కారణంగా ప్రణయని హత్య చేసిన కేసులో నిందితులకు కోర్టు సోమవారం తీర్పు వెల్లడించింది. నిందితుల్లో ఏ-1 మారుతీ రావు చనిపోగా, ఎటు సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధించగా కేసులో %ఖ%3 మహమ్మద్ అలీ, ఏ ఫోర్ మహమ్మద్ అబ్దుల్ బారి, ఏ ఫైవ్ మహమ్మద్ అబ్దుల్ కరీం, %ఖ%6 తిరునగరి శ్రావణ్, ఏ 7 సముద్రాల శివ, 8 నిజాములకు జీవిత ఖైదు విధించినట్టు వెల్లడించారు. ఎవరైనా పరువు హత్యలకు పాల్పడితే వదిలిపెట్టేది లేదన్నారు. 2018లో జరిగిన అమృత ప్రణయ్‌లు ప్రేమ వివాహం చేసుకోగా ఇది నచ్చని అమృత తండ్రి మారుతీ రావు తట్టుకోలేక ప్రణయ్ నువ్వు హత్య చేయించాడని అంతకులకు సుపారించాడన్నారు. ప్రణయ్ తండ్రి పెరుమాళ్ళ బాలస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇన్ని రోజులుగా విచారణ కొనసాగించి అనంతరం కోర్టు తుది తీర్పు వెల్లడించింది అన్నారు. ఈ కేసులో సరైన ఆధారాలు సేకరించి కోర్టుకి అందజేసి నిందితుడికి శిక్ష పడే విధంగా అప్పుడు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ పి శ్రీనివాస్ డిఎస్పిఓ మిర్యాలగూడ, ఎస్సై మిర్యాలగూడ ప్రస్తుతం ఎస్బిపిఓ రాజశేఖర్ రాజు, ఇతర పోలీస్ అధికారులను ఎస్పీ అభినందించారు.